సమస్యలు పరిష్కరించాలి



బోథ్ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు

బోథ్, జనవరి 12 : గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధన్నూర్(బీ) గ్రామ మున్నూరు కాపు సంఘం సభ్యులు ఆదివారం నేరడిగొండలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను కలిసి విన్నవించారు. అనంతరం శాలువాతో సన్మానించారు. సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ సంఘం నాయకులతో పాటు బీఆర్ఎస్ నాయకులు కొండయ్య, నిఖిల్, జక్క బాపురెడ్డి, జగన్ రెడ్డి ఉన్నారు. అంతకు ముందు అందూర్ గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిశారు. గ్రామంలోని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇక్కడ ఆత్రం జైతు, సోనేరావ్, అభిమాన్, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సదానందం, లక్ష్మణ్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్ మండలం కన్గుట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లక్ష్మణ్ నాయనమ్మ, ఆకుల రాజేందర్ మాతృమూర్తి, బోథ్ మాజీ వీడీసీ చైర్మన్ గాజుల నందయ్య అల్లుడు ఈదపు రాములు, నేరడిగొండల మండలం నాగమల్యాల్ మాజీ సర్పంచ్ గైని భీముడి కుమారుడు ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. అనంతరం గొల్ల ఊశన్న అగ్ని ప్రమాదంలో గాయపడగా పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామం లో పలువురికి ఇటీవల తేనెటిగల దాడిలో గాయపడ్డ వారిని పలకరించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్లు నారాయణ రెడ్డి, శివారెడ్డి, నాయకులు బుచ్చన్న, స్వామి, సురేందర్, శ్రీధర్ రెడ్డి, రాజు, సదానంద్, ప్రశాంత్, రమణ గౌడ్, సుభాష్, రఫీ, చంద్రమోహన్, నరేందర్, సోమన్న, శంకర్, బాబులాల్ ఉన్నారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

నేరడిగొండ, జనవరి 12 : ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కొర్టికల్(బీ) గ్రామంలో భీమన్న దేవుని ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, నాయకులు శ్రీనివాస్, రాథోడ్ సురేందర్, గులాబ్, రమేశ్, భరత్, ప్రతాప్‌సింగ్, విజయ్‌సింగ్, తిత్రే గులాబ్‌సింగ్, మేర్‌సింగ్, గోవింద్, సాయికుమార్ పాల్గొన్నారు.

ఐక్యమత్యంతోనే అభివృద్ధి సాధ్యం

ఇచ్చోడ(బజార్‌హత్నూర్), జనవరి 12: ఐక్యమత్యంతోనే అభివృద్ధి సాధ్యమని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. బజార్‌హత్నూర్ మండలం గిర్నూర్ గ్రామంలో ఆయన పర్యటించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పిండి వంటలు తయారు చేసుకున్న మహిళలు దగ్గరకు వెళ్లి పిండి పదార్థాలు స్వీకరించారు. వారితో ముచ్చటించారు. అనంతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. లక్కం నారాయణకు కాలుకు గాయం కావడంతో పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు రాజారాం, గిర్నూర్ మాజీ ఉప సర్పంచ్ వినోద్, బీఆర్ఎస్ నాయకులు యోగేశ్, చైతన్య, ఉపేందర్, సతీశ్, కరీం ఉన్నారు.

● ఆచరణలో శూన్యం

నగల్‌కొండలో నిరూపయోగంగా దర్శనమిస్తున్న క్రీడాప్రాంగణం బోర్డు

నార్నూర్, జనవరి 12 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం నగల్‌కొండ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణం నిరూపయోగంగా దర్శనమిస్తున్నది. క్రీడా ప్రాంగణం మైదానంలో ఏర్పాటు చేసిన బోర్డు అలంకారప్రాయంగా మారింది. యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు కేసీఆర్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి, క్రీడల కోసం క్రీడ పరికరాలు కూడా పంపిణీ చేసింది. కానీ ఆచరణలో మాత్రం కనిపించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధికారులు కనీసం క్రీడా ప్రాంగణాల వైపు కూడ కన్నెత్తి చూడడం లేదు. ఇప్పటికైనా మండల శాఖ అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలని గ్రామీణ క్రీడాకారులు కోరుతున్నారు.

మనాలిలో ఎమ్మెల్యే పేరుతో హోరెత్తించిన మైనార్టీ యువకులు

మనాలిలో నినాదాలు చేస్తున్న మైనార్టీ యువకులు

బోథ్, జనవరి 12 : ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ చొరవతో మనాలి చేరుకున్న నేరడిగొండ మండల మైనార్టీ యువకులు బోథ్ కా బాద్షా కౌన్ హై, అనిల్ అన్న అంటూ నినాదాలు చేశారు. జై కేసీఆర్ జై కేటీఆర్ జై అనిల్ అన్న అంటూ మనాలిలో హోరెత్తించారు.

సహకార సంఘాలను బలోపేతం చేయాలి

నిర్మల్ అర్బన్, జనవరి 12: సహకార సంఘాలను బలోపేతం చేయాలని విశ్వహిందూ పరిషత్ విభాగ్ ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ పతికె రాజేందర్ అన్నారు.ఆదివారం నిర్మల్‌లోని ఉమామహేశ్వర ఆలయంలో పాన్ ఇండియా సంస్థ సహకార భారతి 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని లోకమాన్య సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సహకార సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ఉట్నూర్ రూరల్, జనవరి 12 : ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం దంతన్‌పల్లి గ్రామంలో రహమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పేద ముస్లిం కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు విజయ్ రెడ్డి, సురేశ్, సులేమాన్ యాఫై, షేక్ సద్దాం, శ్రీనివాస్, సత్యనారాయణ సింగ్ పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

నిర్మల్ అర్బన్, జనవరి 12 : నిర్మల్‌లోని కంచెరోని చెరువులో ఓ వివాహిత ఆత్మహత్యాయత్నానికి యత్నించగా బ్లూకోర్ట్ సిబ్బంది కాపాడారు. తను కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు స్థానిక కంచెరోని చెరువు వద్దకు బాధపడుతూ ఉంది. ఇది గమనించిన స్థానికులు వెంటనే డయల్ 100కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న బ్లూకోర్ట్ సిబ్బంది గణేశ్, తిలక్ ఆమె ఆత్మహత్య చేసుకోకుండా ఆపారు. దీంతో ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళను కాపాడిన పోలీసులను ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.

విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలి

సోన్, జనవరి 12 : నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలో ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఉద్యోగం పొందిన 22 మందిని ఆదివారం శాలువాతో సన్మానించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేస్తూ గుర్తింపు పొందాలని పలువురు ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తొడిశెట్టి శంకర్, మైల గంగాధర్, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ సర్పంచ్‌లు కొప్పుల గంగయ్య, నాగభూషణ్ పాల్గొన్నారు.

సాలేవాడకు చేరుకున్న పాదయాత్ర

వడగాంలో ఝరికి పూజలు చేస్తున్న మెస్రం వంశీయులు, గ్రామస్తులు

ఇంద్రవెల్లి, జనవరి 12: నాగోబా మహాపూజకు అవసరమయ్యే గంగాజలం కోసం ఈ నెల 10న కేస్లాపూర్ నుంచి మెస్రం వంశీయులు బయలుదేరారు. వడగామ్‌లో ఝరి దేవతకు ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుంచి పాదయాత్రగా వెళ్లి ఆదివారం సాయంత్రం ఉట్నూర్ మండలం సాలేవాడ గ్రామానికి చేరుకున్నారు. కార్యక్రమంలో మెస్రం వంశీయులు వెంకట్‌రావ్‌పటేల్, చిన్నుపటేల్, దేవ్‌రావ్, కటోడ కోసు, దాదారావ్, కోసేరావ్, హనుమంత్‌రావ్, తిరుపతి, నాయికివాడి ధర్ము, గణపతి, చిత్రు, మారుతి, గోపాల్ వంశీయులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

ఇచ్చోడ(బజార్‌హత్నూర్), జనవరి 12: ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం సోనేరావుగూడ గ్రామానికి చెందిన పులావతికి ఆదివారం ఉదయం పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబీకులు 108కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యంలో పులావతి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని ఈఎంటీ సురేశ్, పైలేట్ రాజారాం తెలిపారు. బాలింత, శిశువును బజార్‌హత్నూర్ పీహెచ్‌సీకి తరలించారు.

ఉట్నూర్: స్వామి వివేకనంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్

కుభీర్: నివాళులర్పిస్తున్న ఎస్ఐ రవీందర్, యువకులు

ఇచ్చోడ: సిరికొండలో నివాళులర్పిస్తున్న గ్రామ పెద్దలు, యువకులు

యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానంద

బేల/జైనథ్/బోథ్/ఇచ్చోడ/ఉట్నూర్/ఉట్నూర్‌రూరల్/ఇంద్రవెల్లి/నిర్మల్‌అర్బన్/భైంసా/ముథోల్/ కుభీర్/ ఖానాపూర్, జనవరి 12 : స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో స్వామి వివేకానంద జయంతిని యువజన సంఘాల, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ఫౌండేషన్ల, తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా భైంసాలో నిర్వహించిన వేడుకల్లో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు

జైనథ్: భోరజ్ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పీఆర్‌వో కేసర్ సింగ్

జైనథ్, జనవరి 12: వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని నేషనల్ హైవే పీఆర్‌వో కేసర్ సింగ్ అన్నారు. ఆదివారం జైనథ్ మండలం భోరజ్ గ్రామంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శంకర్ ఛత్రపతి, డ్రైవర్ విద్యాసాగర్, ఏథిపీఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన

ఎదులాపురం: అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ ప్రణయ్‌కుమార్

ఎదులాపురం, జనవరి 12 : ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా వాహన నిబంధనలు పాటించాలని ఆదిలాబాద్ ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆదిలాబాద్‌లోని కలెక్టర్ చౌక్ లోని కేఆర్‌కే ఆటో అడ్డ వద్ద డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. చట్టాలు, ట్రాఫిక్ రూల్స్ గురించి తెలియజేసి నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రణయ్‌కుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు సరైన పత్రాలు ఉంచుకోవాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలను డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఉత్తమ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, జనవరి 12: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం టక్కుగూడ, మత్తడిగూడ, గంగాపూర్, కన్నాపూర్ గ్రామాల్లో కళాకారులు గ్రామస్తులకు రోడ్డు భద్రత, వ్యవసాయం, ఆరోగ్యం, డ్రగ్స్ నిర్మూలన వంటి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు గోవింద్‌రావ్, శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కుభీర్, జనవరి 12: నిర్మల్ జిల్లా కుభీర్‌కు చెందిన పుప్పాల విజయ, బత్తిన గంగారాం ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకుడు కిరణ్ కొమ్రెవార్ పరామర్శించారు. శుక్రవారం రాత్రి గాజుల లింబాద్రికి చెందిన ఎలక్ట్రానిక్ దుకాణం కాలిపోగా ఆయనను పరామర్శించారు. పల్సిలో పెద్దకాపు హన్మాండ్లు మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఉద్యమనాయకుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు పుప్పాల పీరాజీ, మాజీ వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, దత్తాత్రి, గోరేకర్ కాశీనాథ్, దేవీదాస్, రాములు, రాజ్‌కిరణ్, బాబు ఉన్నారు.

పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు కిరణ్ కొమ్రెవార్

ఉచిత వైద్య శిబిరం

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 12: నిర్మల్‌లోని వాసవి కిడ్స్ స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కీళ్లనొప్పులు, ఎముకలు, మెదడు, వెన్నుముక, సంబంధిత నొప్పులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్యులు గోపిడి రాజారెడ్డి (ఆయుర్వేద) సహకారంతో 200 మందికి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జ్యోతిశ్, ఎస్ జయందన్, సరిత, వాసవి కిడ్స్ పాఠశాల సెక్రటరీ జగదీశ్‌రెడ్డి, కరస్పాండెంట్ పోతారెడ్డి, ప్రిన్సిపాల్ సుహాసిని పాల్గొన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

ఇచ్చోడ: పోటీలు ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ పెంటన్న

ఇచ్చోడ, జనవరి 12: యువకులు క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ పెంటన్న సూచించారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా సిరికొండలోని నగేశ్ నగర్ కాలనీలోని స్టేడియంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. మొదటగా వివేకానంద జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సహకారంతో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్రికెట్ మేనేజ్‌మెంట్ రాజు, నితీశ్, నర్సయ్య, సచిన్, గణేశ్, శ్రీకాంత్ స్వామి, సురేశ్, నాని, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

ఎన్నికైన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సభ్యులు

ఇంద్రవెల్లి, జనవరి 12: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర నాయకుడు కాంబ్లే బాలాజీ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి మండల నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడిగా అందరే బాలాజీ, ఉపాధ్యక్షుడిగా సుర్యవంశీ సంబాజీ, ప్రధానకార్యదర్శిగా నలిగంటి రవి, కార్యదర్శిగా ఆరెల్లి సంతోష్, సంయుక్త కార్యదర్శిగా ఉప్పరి డేవిడ్, ప్రచార కార్యదర్శిగా కిశోర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా నితీశ్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

భూ సమస్య పరిష్కరించాలని వినతి

ఉట్నూర్, జనవరి12: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు భూ సమస్య పరిష్కరించాలని బంజారా నాయకులు ఆదివారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పెర్కగూడ సమీపంలోని పీపీ ల్యాండ్ సర్వే నంబర్ 79లోని ఒక ఎకరం 11 గుంటల భూమిని బంజారా భవనం కోసం 2003 సంవత్సరంలో కేటాయించారన్నారు. అయితే ఆ స్థలంలో కొందరు కబ్జాకు పాల్పడుతున్నందున వెంటనే కాపాడాలని కోరారు. దీనికి స్పందించిన ఆయన తహసీల్దార్ ప్రవీణ్‌కు ఫోన్‌చేసి భూ సమస్య పరిష్కరించాలని కోరారు. అలాగే జీసీసీ పెట్రోల్ బంక్ పక్కనే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ కోసం నాలుగు గుంటల స్థలం కేటాయించేందుకు పీవోతో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో బంజారా జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

కడెం: 2011-12 పదో తరగతి పూర్వ విద్యార్థులు

ఇచ్చోడ: 2003-04 విద్యార్థులు పదో తరగతి బృందం

కడెం, జనవరి 12: నిర్మల్ జిల్లా కడెం లోని జడ్పీ పాఠశాలలో 2011-12లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం కొండుకూర్ ఫంక్షన్‌హాల్‌లో పూర్వ సమ్మేళనం నిర్వహించారు. వారు నాటి జ్ఞాపకాలు పంచుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సల్వాల రంజిత్‌కుమార్, వినోద్, రాజ్‌కుమార్, రాజేశ్, నగేశ్, మనోజ్, క్రాంతి, ఎం రాజేశ్, ముజామిల్, అజయ్, అమీర్, ప్రశాంత్, అనిల్, మహిపాల్, చంద్రకాంత్, రమేశ్ పాల్గొన్నారు

ఇచ్చోడ, జనవరి 12 : ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరిగామ జడ్పీఎస్‌హెచ్ స్కూల్‌లో 2003-04 సంవత్సర పదో తరగతి పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల అనంతరం ఆదివారం కలుసుకొని ఆత్మీయత పంచుకున్నారు. ఆనాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం మోహన్‌రావ్, ఉపాధ్యాయులు రామేశ్వర్, గంగాధర్, దేవీదాస్, రాములు, శశిధర్ రెడ్డి, అంబాజీ, శ్రీనివాస్, భరత్, రాంరెడ్డి, అంజలి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సారంగాపూర్, జనవరి 12: చిన్ననాటి తమ స్నేహాన్ని తలచుకుంటూ నిర్మల్ జిల్లా సారంగాపూర్‌లోని సెకండరీ పాఠశాలలో 2000-01 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం అడెల్లి పోచమ్మ ఆలయం వద్ద నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, అప్పటి ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డి, ఉపాధ్యాయులు గణపతి రెడ్డి, సుదర్శన్, సత్యనారాయణ, గఫార్, గోవిందరావ్, గంగారెడ్డి పాల్గొన్నారు.

నర్సాపూర్(జీ), జనవరి 12 : నిర్మల్ జిల్లా నర్సాపూర్(జీ) మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2000-01 పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భోజారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రమేశ్, ఎల్లారెడ్డి, భూమేశ్, విఠల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మురళీధర్, ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు కిషన్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

దస్తురాబాద్, జనవరి 12 : నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2000-01 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అప్పటి గురువులను సన్మానించారు.

సారంగాపూర్: 2000-2001 పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నర్సాపూర్(జీ): జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2000-01 బృంద విద్యార్థులు

దస్తురాబాద్ : అప్పటి గురువులతో పూర్వ విద్యార్థులు

ఘనంగా ఆత్మీయ అభినందన సన్మానం

గ్రహీతలను సన్మానిస్తున్న నిర్వాహకులు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 12: నిర్మల్‌లోని బ్రహ్మపురిలో సోమంశీయ సహస్రార్జున క్షత్రియ(ఖత్రి) పట్కరి సమాజ్ ఆత్మీయ అభినందన కార్యక్రమం సమాజ్ అధ్యక్షుడు పీతాంబర్ చావ్లా ఆధ్వర్యంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన సుధాకర్, సాయినాథ్, గ్రూపు-4లో ఉద్యోగం సాధించిన గుజరాతి సాయిచరణ్, గుజరాతి ప్రణతిని సన్మానించారు. ఉన్నతమైన చదువులు చదువుతున్న శ్రేయ, సాయిశ్రీకర్ వర్మ, ప్రహర్షలను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుజరాతి నాగేశ్వర్, గటిడి కిశోర్, నాగేశ్వర్, ముఖ్య సలహాదారుడు బారడి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను తెలిపేవే పండుగలు

నిర్మల్ అర్బన్, జనవరి 12 : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను తెలిపేవే పండుగలని ఆర్ఎస్ఎస్ ప్రాంత సభ్యులు డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం నిర్మల్‌లోని ఉత్సవ్ బంకెట్ హాల్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర సంఘ్ చాకల్ తుమ్మల ప్రమోద్ చంద్రారెడ్డి, సృజన్ సామ్రాట్, నూకత విజయ్ కుమార్, దిగంబర్, సూర్యనారాయణ, మంచిరాల నాగభూషణ్, కిన్నెర్ల రవి, ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

భైంసా, జనవరి 12 : నిర్మల్ జిల్లా భైంసాలోని భట్టిగల్లీ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తూమొల్ల దత్తాత్రి, సభ్యులు శ్రీనివాస్, పురస్తు గోపాల్, గణపతి పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తున్న మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు